ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 27.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ అనుసరిస్తున్న మహా సాగర్ విధానంలో Seychelles కీలక భాగస్వామి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మోదీ ఈ రోజు నుంచి ఆ దేశంలో మూడు రోజుల పాటు పర్యటిస్తారు.

2. 'జాతీయ గ్రామీణ అభివృద్ధి సదస్సు 2026' గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన రేపు ఎల్లుండి న్యూఢిల్లీలో జరుగుతుంది.

3. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ పటిష్టమైన ఆర్థిక భౌగోళిక శక్తిగా ఎదుగుతోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబీయో అన్నారు.

4. FIFA World Cup football పోటీలో ఈజిప్ట్, బెల్జియం రౌండ్ ఆఫ్ 32 కి చేరుకున్నాయి.

**REV PM- DEPARTURE STATEMENT**:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం సీషెల్స్‌లో మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం బయలుదేరారు. ఈ పర్యటనలో మోదీ సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరుకానున్నారు. పయనమవడానికి ముందు ప్రధాని తన ప్రకటనలో.. హిందూ మహాసముద్ర ప్రాంతంలో సీషెల్స్ ఒక ముఖ్యమైన సముద్ర తీర పొరుగు దేశమని, అలాగే భారతదేశ 'మహాసాగర్' విజన్‌లో గ్లోబల్ సౌత్ పట్ల ఉన్న నిబద్ధతలో ఒక కీలక భాగస్వామి అని పేర్కొన్నారు. పరస్పర విశ్వాసం, ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, వైవిధ్యం పట్ల గౌరవం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న బలమైన సంబంధాల ఆధారంగా ఏర్పడిన దౌత్య సంబంధాలకు ఈ ఏడాదితో 50 సంవత్సరాలు పూర్తవుతున్నాయని ఆయన చెప్పారు. ఇరు దేశాల మధ్య ఉన్న శాశ్వత స్నేహాన్ని మరింత బలోపేతం చేయడానికి హిందూ మహాసముద్ర ప్రాంతంలోని ప్రజల ప్రగతి, శ్రేయస్సు కోసం సహకారాన్ని పెంపొందించుకోవడానికి సీషెల్స్ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీతో చర్చలు జరపడానికి తాను ఎదురుచూస్తున్నట్లు ప్రధానమంత్రి తెలిపారు. ఈ పర్యటనలో సీషెల్స్ జాతీయ

అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించనున్న తొలి భారత ప్రధానిగా తనకు గౌరవం దక్కనుందని మోదీ చెప్పారు. ఈ చారిత్రాత్మక అవకాశం ఇరు దేశాలను ఒకతాటిపైకి తెచ్చే బలమైన ప్రజాస్వామ్య విలువలను పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. భారత్-సీషెల్స్ మధ్య ఉన్న ప్రత్యేక స్నేహాన్ని కాపాడుతూ... ఇరు దేశాల మధ్య ఒక సజీవ వారధిగా సేవలందిస్తున్న సీషెల్స్‌లోని భారతీయ సమాజంతో కూడా ప్రధాని సంభాషించనున్నారు.

**NSD**

**RURAL DEVELOPMENT CONFERENCE:**

రేపు ఎల్లుండి న్యూఢిల్లీలో జరగనున్న 'జాతీయ గ్రామీణ అభివృద్ధి సదస్సు 2026'కు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షత వహించనున్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సులో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల గ్రామీణ అభివృద్ధి మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు నిపుణులు పాల్గొంటారు. సమగ్ర గ్రామీణ అభివృద్ధిపై చర్చించడంతో పాటు, కీలకమైన ప్రతిష్టాత్మక కార్యక్రమాలను సమీక్షించి, గ్రామీణ భారతదేశ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వంలో జరుగుతున్న ఈ తరహా మొట్టమొదటి భారీ జాతీయ గ్రామీణ అభివృద్ధి సదస్సు ఇది. గ్రామాల అభివృద్ధి కోసం ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించేందుకు ఈ సదస్సు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒకే వేదికపైకి తీసుకురానుంది. ఈ చర్చల్లో ప్రధానంగా VB-G RAM G చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రణాళికా ప్రక్రియలను బలోపేతం చేయడం వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడటం వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు.

**NSD**

**SHAH LAUNCH -BHARAT TAX:**

కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా భారతదేశపు మొట్టమొదటి సహకార ఆధారిత టాక్సీ సేవ 'భారత్ టాక్సీ'ని ఈరోజు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో గల మహాత్మా మందిర్‌లో ప్రారంభించనున్నారు. మూడు రోజుల గుజరాత్ పర్యటనలో ఉన్న అమిత్ షా, ఈ రోజు పలు కీలక కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు సమీక్షా సమావేశాలకు కూడా అధ్యక్షత వహించనున్నారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీలతో పాటు సహకార రంగానికి చెందిన ప్రతినిధులు, 4,000 మందికి పైగా డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అమూల్, ఇఫ్కో,

నాబార్డ్ సహా ఎనిమిది ప్రధాన సహకార సంస్థల మద్దతుతో 'సహకార్ టాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్' అభివృద్ధి చేసిన ఈ భారత్ టాక్సీ, డ్రైవర్లకు గరిష్ట ఆర్థిక ప్రయోజనాలను నేరుగా చేరవేసేందుకు 'జీరో-కమిషన్' నమూనాపై పనిచేస్తుంది. గత ఏడాది డిసెంబర్‌లో దీని సాఫ్ట్ లాంచ్ జరిగినప్పటి నుండి, ఈ ప్లాట్‌ఫారమ్ గుజరాత్‌లోనే 1.5 లక్షల మందికి పైగా డ్రైవర్లను, ఏడు లక్షల మంది వినియోగదారులను నమోదు చేసుకుంది, అలాగే ప్రతిరోజు 3,500 కంటే ఎక్కువ రైడ్‌లను పూర్తి చేస్తోంది.

**NSD**

**RUBIO PM MODI**:

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వాన్ని ప్రశంసించారు. భారతదేశం గణనీయమైన ఆర్థిక పురోగతిని సాధించిందని, అలాగే అంతర్జాతీయ వేదికపై మరింత పెద్ద పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. వైట్ హౌస్‌లో ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రూబియో మాట్లాడుతూ.. ట్రంప్ ప్రభుత్వం భారతదేశాన్ని అమెరికాకు అత్యంత సన్నిహిత వ్యూహాత్మక భాగస్వాములలో ఒకటిగా భావిస్తోందని అన్నారు. ప్రధాని మోదీ బలమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తూ, అంతర్జాతీయంగా రోజురోజుకూ ప్రభావవంతమైన శక్తిగా ఎదుగుతున్న దేశానికి నాయకత్వం వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ  అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సంబంధాలు చాలా సన్నిహితంగా ఉన్నాయని, ఇది దౌత్యపరంగా ఎంతో ముఖ్యమైనదని రూబియో అన్నారు. రెండు  దేశాలు ప్రజాస్వామ్య దేశాలుగా ఉమ్మడి విలువలను, ప్రయోజనాలను పంచుకుంటున్నాయని, ఇది మరింత సన్నిహిత సహకారానికి బలమైన పునాదిని అందిస్తుందని అమెరికా విదేశాంగ మంత్రి చెప్పారు. భారత్, అమెరికాల మధ్య సహకారం విస్తరిస్తున్న కీలక రంగాలుగా వాణిజ్యం, సప్లై చైన్స్, క్రిటికల్ మినేరల్స్ , ఇంధనం, భద్రత  నౌకాయాన స్వేచ్ఛ వంటి అంశాలను ఆయన గుర్తించారు. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో భారతీయ-అమెరికన్ సమాజం అందిస్తున్న సహకారాన్ని కూడా రూబియో ప్రముఖంగా ప్రస్తావించారు.

**NSD**

**NADDA-INITIATIVES LAUNCH**:

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈ నెల 29న న్యూఢిల్లీలో ఆరోగ్య రంగానికి సంబంధించి పలు డిజిటల్ కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. నేషనల్ హెల్త్ అథారిటీ (NHA), నేషనల్ రీసోర్స్ సెంటర్ ఫర్ EHR స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన ఈ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సేవల లభ్యతను విస్తరించడం, పరస్పర అనుసంధానతను బలోపేతం చేయడం ఆరోగ్య రంగంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వినియోగాన్ని వేగవంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. భారతదేశ ఆరోగ్య డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి గాను ఆరోగ్య సేతు 2.0, ఆయుష్మాన్ సారథి చాట్‌బాట్, ఆయుష్మాన్ యాప్, ఇ-సుశ్రుత్ క్లినిక్, నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ ఆరోగ్య ప్రమాణాల ఆవిష్కరణలు ఇందులో ఉన్నాయి. ఈ కార్యక్రమాలు మెరుగైన పరస్పర అనుసంధానత, ప్రామాణీకరణ, సంబంధిత భాగస్వామ్య పక్షాల మధ్య ఆరోగ్య సమాచారాన్ని సులభంగా మార్పిడి చేసుకోవడం ద్వారా దేశంలోని ఆరోగ్య డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తాయని ఆరోగ్య  కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**FUR. REV. US STRIKE – IRAN**:

అమెరికా ఇరాన్‌పై దాడులు నిర్వహించింది. హార్ముజ్  జలసంధిలో రోజు ఒక సరుకు రవాణా నౌకపై జరిగిన డ్రోన్ దాడికి ప్రతిస్పందనగానే ఈ చర్య తీసుకున్నట్లు అమెరికా పేర్కొంది. ఇరాన్  వ్యాప్తంగా క్షిపణి, డ్రోన్ ప్రయోగ స్థావరాలతో పాటు తీరప్రాంత రాడార్ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని తమ దళాలు రాత్రిపూట దాడులు చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ... "కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించినందుకు ఎలాంటి పరిణామాలు ఉంటాయో త్వరలోనే తెలుస్తుంది" అని వ్యాఖ్యానించిన కొద్దిసేపటికే ఈ దాడులు జరిగాయి. ఇదిలావుండగా , ఇరాన్ తీర ప్రాంతాలపై అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగా తాము ఆ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ( IRGC) నౌకాదళం ప్రకటించిందని ఇరాన్ అధికారిక వార్తా సంస్థ నివేదించింది. అమెరికా దాడికి ఇరాన్ స్పందన ఈసారి చాలా వేగంగా నిర్ణయాత్మకంగా ఉంటుందని ఇరాన్ సైనిక ప్రతినిధి ఇబ్రహీం అల్-ఫికర్ తెలిపారు.

**NSD**

**IMD- MORN**:

ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, అసోం మేఘాలయ ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. అలాగే బిహార్, ఛత్తీస్‌గఢ్, కొంకణ్, గోవా, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, తీరప్రాంత కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, మాహె, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**DAY FIFA WC**:

ఫుట్‌బాల్‌లో, ఇరాన్‌తో జరిగిన తమ చివరి గ్రూప్-జి మ్యాచ్‌ను 1-1తో డ్రా చేసుకోవడం ద్వారా ఈజిప్ట్ తొలిసారిగా ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ దశకు చేరుకుంది. ఇరాన్ ఆటగాడు రామిన్ రెజాయన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. ఈజిప్ట్ గ్రూప్ దశలో ఓటమి లేకుండా రన్నరప్‌గా అర్హత సాధించింది. ఆ జట్టు ఇప్పుడు 'రౌండ్ ఆఫ్ 32'లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఇక గ్రూప్-జిలో జరిగిన మరో మ్యాచ్‌లో, బెల్జియం 5-1 తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి గ్రూప్ టాపర్‌గా నిలిచింది. తమ మొదటి రెండు మ్యాచ్‌లలో మిశ్రమ ఫలితాల తర్వాత, ఈ మ్యాచ్‌లో బెల్జియం అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించింది. ఈ విజయంతో రౌండ్ ఆఫ్ 32లో బెల్జియం తన స్థానాన్ని ఖాయం చేసుకుంది.

**NSD**

**REV PM- DEPARTURE STATEMENT**

Prime Minister Narendra Modi has embarked on a 3 day state visit to Seychelles this morning. During the visit Mr Modi will participate in the Golden Jubilee celebrations of the National Day of Seychelles as the Guest of Honour. In his departure statement, the Prime Minister said that Seychelles is a valued maritime neighbour and a key partner in India's Vision MAHASAGAR and its commitment to the Global South. He said that this year marks the 50th anniversary of diplomatic relations between the two countries, founded on mutual trust, shared democratic values, respect for diversity and strong people-to-people ties. The Prime Minister said that he is looking forward to holding discussions with the President of Seychelles Dr Patrick Herminie to strengthen the enduring friendship between the two nations and deepen cooperation for the progress and prosperity of the people in the Indian Ocean Region. Mr Modi said that during the visit, he will have the honour of becoming the first Indian Prime

Minister to address the National Assembly of Seychelles. He added that this historic opportunity reflects the strong democratic values and parliamentary traditions that bind the two nations.

The Prime Minister will also interact with the Indian community in Seychelles, who have been nurturing the special friendship between India and Seychelles and serving as a living bridge between the two countries. Mr Modi expressed confidence that the visit will further deepen bilateral ties, enhance maritime cooperation in the Indian Ocean, and advance the shared vision of a secure, peaceful and prosperous region.

**RUBIO PM MODI**:

US Secretary of State Marco Rubio has praised Prime Minister Narendra Modi's leadership, saying India has made significant economic progress and is playing a bigger role on the global stage. In an interview with a news agency at the White House, Rubio said the Trump administration viewed India as one of the United States' closest strategic partners. He said Prime Minister Modi has led a country that is making strong economic gains and becoming an increasingly influential global power. Rubio also said the relationship between Prime Minister Modi and President Donald Trump is very close, adding that it is important for diplomacy. The US Secretary of State said the two countries share common values and interests as democracies, providing a strong foundation for closer cooperation. He identified areas such as trade, supply chains, critical minerals, energy, security and freedom of navigation as key sectors where India and the United States are expanding cooperation. Rubio also highlighted the contribution of the Indian-American community in strengthening ties between the two countries.

**NADDA-INITIATIVES LAUNCH**

Union Minister for Health and Family Welfare Jagat Prakash Nadda will launch a series of digital initiatives for health sector on 29th of this month in New Delhi. Developed under the aegis of National Health Authority and National Resource Centre for EHR Standards, these initiatives are aimed at expanding access to healthcare services, strengthening interoperability and accelerating the adoption of Digital Public Infrastructure for Health across the country. The launch include Arogya Setu 2.0, Ayushman Sarathi Chatbot, Ayushman App, e-Sushrut Clinic, National Health Claims Exchange and health standards to strengthen India's Digital Public Infrastructure for Health. The Ministry of Health and Family Welfare said that these initiatives are expected to strengthen country's Digital Public Infrastructure for Health through enhanced interoperability, standardization and seamless exchange of health information across stakeholders. By enabling more connected, efficient and interoperable

healthcare delivery, they will support the Government's vision of accessible, affordable and inclusive healthcare for all

**FUR. REV. US STRIKE - IRAN**

The United States has conducted strikes against Iran, saying the action was in response to a drone attack on a cargo ship in the Strait of Hormuz a day earlier. The US Central Command (CENTCOM), said its forces targeted missile and drone launch sites, as well as coastal radar installations across Iran overnight. The strikes came shortly after US President Donald Trump told reporters at the White House, One will find out if there will be consequences for Iran's violation of the ceasefire agreement. **Meanwhile, Iran's State news Agency reported that The Islamic Revolutionary Guard Corps (IRGC) Navy has announced that it has targeted US military positions in the region in retaliation for American air-strikes against Iranian coastal areas.** Iran's military Spokesperson, Ibrahim al-Fiqar, said that Iran's response to the US attack this time will be swift and decisive. In a series of posts on social media, Al-Fiqar said that Iran will choose the appropriate time and place to answer back.

**IMD- MORN**:

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Sub Himalayan West Bengal, Sikkim, Assam and Meghalaya today. The Met department predicted heavy rainfall over Bihar, Chhattisgarh, Konkan, Goa, Coastal Andhra Pradesh, Coastal Karnataka, Tamil Nadu, Puducherry, Kerala, Mahe and in some parts of the north-east India. IMD said that severe heat wave conditions are likely to prevail over East Uttar Pradesh. Meanwhile, isolated places over West Uttar Pradesh will experience heat wave conditions today.

**DAY FIFA WC**:

In Football, Egypt have reached the knockout stage of the FIFA World Cup for the first time after a 1-1 draw with Iran in their final Group G match. Iran's Ramin Rezaeian was named Player of the Match. Egypt finished the group stage unbeaten and qualified as runners-up. They will now face Australia in the Round of 32. Despite the draw, Iran remain in contention to reach the knockout stage as one of the best third-placed teams. In another Group G match, Belgium defeated New Zealand 5-1 to finish at the top of the group. Belgium produced a dominant performance after inconsistent results in their opening two matches. The victory confirmed their place in the Round of 32.